R. No. M. 3152.

12 పేజీలు అర్థణా.

ప్రతిగ్రామం పత్రికల్లో నిండాలె. ప్రతిబక్క రైతు చదువుకోవాలె, ఆవాను___

# జమీన్ రైతు

లోకానికి అన్నంబెట్టేది నేను-

తిండిలేక మలమల మాడి చచ్చేది నేను-

—రైతు.

సంవత్సర చందా రు 3

పల్లెల్లో ప్రకటన లందించాలంటే ఇదే.

సంపుటము 8 | శుక్రవారము 27—8—37. | సంచిక 35




## భ్రమర కీటన్యాయం

"కూజంతం 'నాంz ధ్రరాష్ట్రేతి'
మధురం మధు రాక్షరం
ఆరుహ్య ప్రభుతా శాఖామ్
వందే "సాంబమూర్తి" కోకిలం."

('నాంz ధ్ర రాష్ట్రేతి'=న-ఆంధ్రరాష్ట్రం = ఆంధ్రరాష్ట్రం వద్దు)

## పెళ్లూరు పశువుల శోకం

—oOo—

### చెఱువు గర్భానికి కంచ పుల్లరా?

పెళ్లూరు పెద్దచెఱువు గర్భం కంచ యట. దాని లో, తేగడమట్టి మేసినందుకు కంచపుల్లరట. 1847 ఫసలీకి దరఖాస్తు పెట్టలేదని ఎస్టేటు కాలకింక రులు గత 23 తేది చావబాది ఆమట్టిమీదగూడా కాలారా తిరక్కుండా ఊనూరుమని మమ్మల తొనక్కగొట్టారు. దీని ఫలితం కింకరులకు తలా పావలా. అదన్నా వాళ్లే పిల్లామేకా తిన్నారా కడుపునిండా? రామ! రామ!! కల్లుతేవరి కాళ్ల ముందరపెట్టి దణ్ణంబెట్టారు. ఛీ! ఛీ!! మాపశువుల కంటే అజ్ఞానులై పోతున్నారు మానవులనుకొనే తాగుబోతులు. కాళ్ళుచేతులుం గట్టిగాగట్టి నిర్బంధంగా మాగొంతుల్లోపోస్తే నేదప్ప ఈ బెధవ కల్లు సారాయి తాగుతామా? దీనికోసం ఎంత అక్రమం? ఎంతఅక్రమం?

వెంకటగిరిప్రభూ! నిన్ను ఫలాన్ ఋజింపజే సేది మేమయ్యా రైతులుగాదు. రాత్రి పగలు గుండెలు బగిలేట్టు పొలాల్ని ... అష్టకష్టాలు జేసి పండిస్తే, మేం పండించే గింజల్లో మన్ను మాతిబెట్టనీక చిక్కాలుగట్టి, మా రైతుబిడ్డల మూతులకు వాకట్టుగట్టి, అవన్నీ అమ్మి మీతాగు బోతు, లంచగొండి ఉద్యోగిగణం చేతుల్లోబోస్తే ఆ ఉద్యోగులు గతికిందిపోను మిగలే మీ భాగ్యాలకు చేరుతున్నది

అలాంటప్పుడు మాకు బొక్కెడు మేతకన్నా ఆస్కారం చేయకపోతే మే మెట్లా బతికి బట్టల య్యేది?

ప్రభూ! మేం అడిగేది అమృతంగాదు, అన్నం గాదు బెధవ గడ్డి. మీరు అన్నండిని మాకు గడ్డి బెట్టమని అడుగుతున్నాం. ... సం: దానికి మా రాజగోపాలాచారి, ప్రకాశం పంతులు చెయి వేసు కోవాలె?

మా రైతులు అడిగడిగి, చెప్పుకోని చెప్పుకోని, ఏడ్చి ఏడ్చి, వతికిల బడ్డారు. వారికి నమీరు అగ్గమైందా కాకపోయనని, ... లేదో ..., మాభావతో - మానోటితో అడుగు తున్నాం. ప్రభూ! బొక్కెడు గడ్డిబెట్టు. మాపశు వులకు ప్రభుత్వాల నైతం కూలదోసే శక్తుంది. ఆ మహామ్మదీయ దివాను రంతుల్లా సాహెబుకు గోభూముల పవిత్రత తెలియక వాటిమీద పన్ను గట్టాడు. అంతయముందు తరతరాలనుండి లేదు. అందువల్లనే పూర్వం మేం కడివెడు గడ్డితిని కడి వెడుపాలిచ్చి పల్లెటూర్లనంతా అమృతమయంజే శాం. ఈవాడు పల్లెటూర్ల నిర్జనాడు; శివ! శివా!! వడదెబ్బ తగిలిన పాటుపాటికి గుక్కెడు మజ్జిగ నీళ్లివ్వడానికి గతిలేదుగదా?

రాజచంద్రా! ఈదిక్కుమాలిన దౌర్భాగ్యం బాపడానికి దయతలాప కూడదా! పరాయి బ్రిటీషు ప్రభుత్వానికి అర్థంగాకపోవొచ్చు, మహమ్మదీయ దివాను రంతుల్లా సాహెబుకు తెలియక పోవచ్చు. కాని "గోబ్రాహ్మణేభ్య శ్శుభమస్తు నిత్యం" అనే హిందూరాజులమని గర్వించే మీకు తెలియదా?

గత్యన్ని మరచిపోయి ఈనాటికైనా ఉంచె పుల్లరు తీసేసి ఇంతభిక్ష బెట్టించండి మాకు మా సంతతికీ- మీకు మీ సంతతులు తరించిపోతారు. లేదామాఘోష- అంటే మాశాపం తప్పనుసుమా!

—పెళ్లూరు పశుబృందం.

## యుద్ధజ్వాలలు.

### ఉత్తర చైనాలో యుద్ధం.

పశ్చిమమున స్పెయిను దేశాన యుద్ధజ్వాలలు చల్లారకముందే ప్రాచ్యదేశమున చీనా జపాను సంఘర్షణము తీవ్రరూపము దాల్చి యుద్ధము జరుగుచున్నది. ఈవారమున వచ్చినవార్తలు అతి భయంకరముగనున్నవి.

షాంగుహైనగరము నాన్‌కింగు రోడ్డులో ఫిరంగిగుండ్లుపడి 175 మంది మరణించిరి. 475 మందికి గాయములు తగిలెను. ఆరోజు నగరమం తయు ఒక పెద్దపొయిదు కాణముపలె మండెనట.

23 తేదిన షాంగేప్రాసంగు రేవులమధ్య 50 వేల జపాను సైనికులు దింపుడు అయినారు. వీరిని దిగకుండునట్లు చైనావారు ప్రతిఘటించారు. కాని లాభంలేకపోయింది. జపానుయుద్ధ నావలు మరల ఫిరంగిగుండ్లను ప్రేల్చి చైనాసేనలను చెదర గొట్టి షాంగేప్రాంతాన్ని ఆక్రమించారు.

పీపింగుప్రాంతాన 30 వేల చైనా సైనికు లున్నారు. ఇక్కడ ఘోరయుద్ధంజరిగి చైనా వారికి గొప్పనష్టం కలిగింది.

హొపెంగు రాష్ట్రమున సింగుటానగరాన్ని చైనావారు ముట్టడించారు. జపానువారివద్ద పని చేస్తున్న చైనావారు పని చాలించుకొన్నారు. అందువలన జపానువారికి ఆహారపదార్థాలకు యిబ్బంది కలిగింది.

జపాను యుద్ధశాఖవారు దేశ సంరక్షణనిధికి కోటియెన్నుల విరాళములు వసూలు చేశారు. (100 యెనులు రు 77—12—0)

ఈరోజువచ్చిన వార్తలవలన 25 తేది 10 వేల మంది జపాను సైనికులు షాంగుప్రాంతమున దిగి నారని, మరి 40 వేలమంది ప్రీమర్లయందే యున్నారని తెలుపుచున్నవి. ఈ ప్రాంత్యమున అత్యధిక ముగ సైనికులను దింపి చైనావారిని ముట్టడించ వలెనని జపానువారికోరిక. జపానుసేనలు దిగున పుడు చైనావారు ప్రతిఘటించి 5000 మంది జపానువారిని చంపిరి.

షాంగేప్రాంతమున ఘోరయుద్ధము జరుగు చున్నది. షాంగుచ్చా పట్టణముపై బాంబుల వర్షము కురిసెను. అనేకభవనములు తగులబడెను.

పీపింగుప్రాంతమున రెండుదినములు ఘోర యుద్ధముజరిగి 2 కొండలను జపానువారు స్వాధీ నపరచుకొనిరి.

టీమ్సటెను దక్షిణమున చింగ్‌హైలో యుద్ధం ప్రారంభమైనది. ఈప్రాంతమున 180 వేల జపాను సైనికులు 190 వేల చైనాసైనికులున్నారు.

మిగిలినది 12 వ పేజి 3 వ కాలంలో చూడుము.

